# భద్రయ్యగారి సమస్య

## దిగుమర్తి రామారావు

భద్రయ్యగారు మరీ అంత సంపన్న గృహస్థని చెప్పలేం కాని, వారికి మట్టుగా ఒదుగుపోతూన్న సంసారమనే చెప్పాలి.

గత మాసమే ఆయన పదవీ విరమణ పూర్తి అయింది. ఉద్యోగం విరమించి చాలా రోజులు కావస్తోంది. పెన్షను ఎనభై రూపాయిలూ, భూములూ, తోటమీద సొమ్ము నికరంగా అరువందలూ స్వగృహానికి పక్కనే కొన్న స్థలంలో కట్టించిన యింటికి అద్దె నలభై రూపాయిలూ, యిదీ ఆయన ప్రస్తుత ఆదాయం.

పదేళ్ళ క్రిందటే పెద్ద కొడుకు బి.ఏ., బి.యిడి. చేసయి అప్పట్నుంచే మాస్టరుగా చేరాడు. జీతనం నూటనలభై, ప్రైవేటుల మరో నలభై. రెండోవాడు బి. కామ్. చేసి ఆడిటర్ శాస్త్రిగారి ఆఫీసులో పని చేస్తున్నాడు. నూట యాభై తెచ్చుకుంటున్నాడు. చురుకైన వాడని అందరి అభిప్రాయం. స్వతంత్రంగా ప్రైవేట్ ఆడిటర్ అండ్ ఎకౌంటెంటుగా ప్రాక్టీస్ పెట్టమని, అతని మీద గురి కల వర్తకులు చాలామంది ప్రోత్సహిస్తున్నారు కూడా. ఇద్దరు కుమారులకూ పెళ్ళిళ్ళయాయి. మూడవవాడు బి.ఎస్.సి. చదువుతున్నాడు.

ఒక్కతే కుమార్తె; వివాహమయి అత్తవారింటికి వెళ్ళింది. అల్లుడికి పోస్టల్ శాఖలో ఉద్యోగం; అప్పుడే రెండు సార్లు పురిటికి పుట్టింటికి వచ్చింది.

భద్రయ్యగారి భార్య పార్వతమ్మ, నిజంగా పార్వతీదేవి లాగానే, యింటి కుంకుమ బొట్టుతో ముఖానిండుగా వుంటుంది. దొడ్డ యిల్లాలని ప్రతీతి.


చిన్నతనంలోనే వితంతువైన సోదరి కూడా ఒకామె మొదటినుంచీ భద్రయ్యగారివద్దనే వుంటూవచ్చింది. ఆమెకు పిల్లలు లేరు. భద్రయ్యగారి పిల్లలను ముద్దాకతి పాల్పు ఆవిడే పెంచింది. ఆవిడగారంటే భద్రయ్యగారికీ, పార్వతమ్మగారికీ కూడా చాలా అభిమానము. ఇదంతా విని, భద్రయ్యగారికేం, మహాబాగా వుందని అనుకోవడం సహజమే. కాని, భద్రయ్యగారికి తీరని సమస్య యిప్పటికీ ఒకటుంది. సంసారమన్న తర్వాత చిక్కులూ, సమస్యలూ లేకుండా వుంటాయా? ఏదో రకంగా, కొంతవరకైనా పరిష్కారమవుతూనూ వుంటాయి; ఒకటి పరిష్కారమయి, కొత్త 'హమ్మయ్య' అనుకునేటప్పటికి, మరొకటి ఎదురవుతూనూ వుంటుంది. ఇది సామాన్యమే. అయితే ఎప్పటికీ తీరని సమస్య అనండి, ఆకలయను అనండి, ఒకటి మాత్రం అలా వుండిపోయింది.

భద్రయ్యగారిది పూర్వీకులు కట్టించిన యిల్లు. మొదట్లో, అంటే ఆయన చిన్నతనంలో, ముందు మూడు గదులూ, మధ్య నడవా, వంటిల్లూ, చూరుకింది చిన్న గదులు ముందు వసారాలో ఒకటీ పెరటి వసారాలో ఒకటిన్నీ వుండేవి. క్రమేణా కొట్టుగదీ నీళ్ళగదీ వంటిదీ కూడా ఏర్పాటయ్యాయి. ముందు వరసలోని తూర్పుగది భద్రయ్యగారి తలిదండ్రులు వాడేవారు, మధ్య గది ఎవరైనా వస్తే కూర్చోడానికీ, యింట్లోకి వెళ్ళడానికీ ఉపయోగపడేది. పశ్చిమపు గది పిల్లలంతా సమిష్టిగా వాడుకునే వారు.


భద్రయ్యగారి నాయనమ్మ, తర్వాత సోదరీ, మధ్య నడవా వసారాలోనే యించుమించు పడుకునే వారు. బంధువులెవరైనా వస్తే పిల్లలగదిలోనో, మధ్య నడవాలోనో, చూరుకింది చిన్నగదిలోనో సర్దుకునే వారు. అన్నట్టు చూరుకింది చిన్న గదుల్లో ఒకటి—అప్పటికాలం గనుక – వాకిట వున్న వాళ్ళకుపయోగపడేది. యిప్పట్లో, చాలామంది యిళ్ళల్లో వలెనే, భద్రయ్యగారింట్లోనూ, అట్లాంటి పట్టింపులంతగా లేవనుకోండి.

తలిదండ్రులు బాగా వుంటున్నప్పుడే భద్రయ్యగారి చదువు పూర్తి అయి భార్య కాపురానికి వచ్చింది. భద్రయ్య దంపతులకు పశ్చిమపుగదే పడకగదిగా వుండేది. కాని బంధువు లొచ్చినా, అక్కచెల్లెళ్ళు పురిటికి పుట్టింటికి వచ్చినా, భద్రయ్యగారి గదిలోని కొంత సామానూ, ముఖ్యంగా పెద్ద మంచం, అక్కడినుంచి తరలించవలసి వచ్చేది. తరుచు ఈ బాధపడలేక, పెద్ద మంచం వాడడమే మానేసి, వంటకింది చిన్నగదినే యించుమించు తమ పడకగదిగా భద్రయ్యగారు ఏర్పాటు చేసుకుంటూ వచ్చారు.

భద్రయ్యగారి నాయనమ్మ, తలిదండ్రులూ, వయసుమళ్ళి కాలం చేశాక కూడా భద్రయ్యగారికి సదుపాయమైన పడకగది [illegible]. అప్పటికి ఆయన పెద్ద కుమారుడు



విజయవాడ పట్టణ వ్యాపారస్థులు, ఆంధ్రపత్రిక ఏజంట్ శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు జ్యేష్ఠ కుమారుడు చి॥ బాబురాజేంద్రప్రసాద్ కు, సాములపాడు వాస్తవ్యులు శ్రీ కోగంటి భావనారావుగారి కుమార్తె చి॥ సౌ॥ రత్నమాణిక్యాంబకు మే 29 వ తేదీన కల్యాణరావుగారి గృహమందు వివాహము వైభవముగా జరిగినది.



"ఆవిడా! మా నాటి కవితా కన్య లెండి–"


కాలేజీలోనూ, రెండోవాడు హైస్కూలోనూ చదువుతూండడాన్ని, పశ్చిమపుగది వాళ్ళే ఆక్రమించారు. తలిదండ్రులువాడుతుంటే తూర్పుగది పేరుకుమాత్రమే భద్రయ్యగారి గదయింది. ఆగదిలోనే మొదటినుంచీ దస్తావేజులూ, పాత కాగితాలూవంటివన్నీ, కొన్తాకొన్తో కుటుంబానికి చెందిన వెండి బంగారమున్నూ వున్న బీరువా వుంటూ వచ్చింది. ఆ గదినే భద్రయ్యగారి సోదరీ, ఎదుగుతూన్న అమ్మాయీ కూడా మెల్ల మెల్లగా వాడసాగేరు. అందుచేత భద్రయ్యగారికి సదుపాయమైన గది ఏదీన్నీ స్వేచ్ఛగా వాడడానికి వీలు కలగలేదు.

తరుచుగా భార్యతోమటుకు "ముందు భాగం బాగా చేయించి, శుభ్రంగా మేడ మీద ఓగది కట్టించేద్దాం," అంటూండేవారు. పార్వతమ్మ నవ్వుతూ "అలాగే" అంటూండేది. చివరికి కట్టించారుకూడా; కాని. మేడ మీద గది పూర్తి అయేసరికి పెద్దకోడలు కాపురానికి వచ్చింది! సహజంగా, పెద్ద కుమారుడూ, పెద్దకోడలూ మేడమీద గదినే వాడుతూవచ్చారు, పెద్దవాళ్ళకు మేడమెట్లెక్కడం దిగటం యిబ్బందికూడానని కూడా సూచిస్తూ. తరువాత, తరువాత మేడమీద మరో గదికూడా భద్రయ్యగారు కట్టించారు. అదీ అలాగే, రెండో కుమారుడి కాపురానికి సరిగ్గా అందుకోసమే కట్టించినట్లు, కుదిరింది. పోనీ, కిందనే తూర్పుదో, పడమరదో, పెద్ద గది వీలుపడుతుందేమో ననుకుంటే అప్పటికి మనవలు చదువుకోడానికీ దానికీ, ఒకటి కావలసివచ్చింది. మరి, భద్రయ్యగారి తీయని కోరిక, కోరికలాగానే వుండిపోయింది.

కొన్ని సంవత్సరాల క్రిందట కొన్న తమ గృహాన్ని ఆనుకొనే వున్న ఖాళీ స్థలంలో, భద్రయ్యగారు ఓ మాదిరి మరో యిల్లుకూడా కట్టించారు. కట్టించినప్పటినుంచీ అది అద్దెకివ్వడమే జరిగింది. ఒక ఊళ్ళోనే వుంటూ, ఆయనా ఆయన భార్యా వేరే కాపురం పెట్టడం కాని, కొడుకులు వేరే కాపురం వుండటం కాని యింట్లో ఎవరికీ మనస్కరించదు. కుమారులు కూడా అది అద్దెకిచ్చేద్దామనే మొదటినుంచీ అభిప్రాయపడ్డారు. భద్రయ్యగారికేనా అనిపించింది, యిరుగ్గాలేని, కొంత మరుగున్న పడకగది మాత్రమే కాని వేరే కాపురం కాదు కదా!

సదుపాయమైన గది సంగతలా వుండగా, రాను రాను కుటుంబం పెరుగుతూ వచ్చాక, వంటకింది చిన్నగది అయినా భద్రయ్యదంపతులకు పూర్తిగా దక్కని పరిస్థితి ఒకొక్కప్పుడు తటస్థించేది. భద్రయ్యగారూ, పార్వతమ్మా మంచాలు రెండూ మధ్యనడవ వసారాలోనే తరుచు వేసుకోవలసి వచ్చేది. పాశ్చాత్యుల గృహాల్లో, ఒక నిర్ణీత పద్ధతిని, సాధారణంగా ప్రతీ గదీ ప్రత్యేకింపబడి వుంటుంది; మన గృహాల్లో మటుకూ, ఏ ఒకటి రెండోగదులు తప్ప మిగతా యిల్లంతా సమిష్టిగానే వాడుతూ, సద్దుకుంటూండడం జరుగుతుంది. మిగతా అందరి కార్యాలు నడుపుకొనితరువాతనే యజమాని, యజమానురాలు తమ స్వంతకార్యాలు చూచుకోవడంకూడా మన సంప్రదాయం. అందుచేత కొంత మటుకూ, అందులో ఒకొక్కరికీ ప్రత్యేకంగా, యిబ్బంది కలుగుతూంటుంది.

భద్రయ్యగారంటే యింట్లో అందరికీ గౌరవమే. ఆయన పట్ల ఎవ్వరూ నిర్లక్ష్యంగా ప్రవర్తించరు. కాని, ఆయనకు



**Dr. D. V. RAJU, B.A., M.B.B.S.**
తూర్పు గోదావరి జిల్లా, వయినగ్రామ కాపురస్థులు శ్రీ దాట్ల సత్యనారాయణ రాజుగారి కుమారుడు, డాక్టరు డి. వి. రాజుగారు, ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ ఆధ్వర్యమున, అమెరికాలో అధునిక ఉన్నత వైద్యశాస్త్ర విధానమందు శిక్షణ పొందుటకు, 18-6-59 న, బొంబాయినుండి బయలుదేరి, న్యూయార్కులోని ఫోర్డుహామ్ హాస్పిటలుకు వెళ్లుచున్నారు.

# ★ భద్రయ్యగారి సమస్య ★

సంతృప్తికరమైన వసతి సదుపాయాలవిషయమై పట్టించుకోవలసిన అవసరం గూర్చి ఎవరికీ స్ఫురించినట్టనిపించదు. ఇదీ ప్రస్తుత పరిస్థితి.

ఎన్నేళ్ళ కాపురంచేస్తూంటే మటుకేమిటి; ముచ్చట్లాడుకోడానికి కాకపోయినా, ఎవరి కన్నా, చెవిని పడుతుందనే శంక లేకుండా, సరదాగా ఏవో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చెయ్యాలని అప్పుడప్పుడే దంపతులకుండదు! కొత్తకాపురం కొత్త ఆవకాయలాగా ఒకరుచి; పాతకాపురం కూడా, అందులో అన్యోన్యంగా వుండే దంపతులకు, ఊరిన పాత ఊరగాయలాగా అదోకరుచి!

అందుచేతనే, మంచి సినిమా ఏదేనా వస్తే, పిల్లలందరితో కాకుండా, భద్రయ్యగారు పార్వతమ్మను తీసుకొని తామిద్దరే వేరే వెళ్ళేవారు. అలాంటప్పుడే ఆయనకు భార్యతో తీరిగ్గా కాస్త కాలక్షేపం చేసినట్టనిపించేది. సినిమా మధ్యని విశ్రాంతి వేళలో పైకివెళ్ళి సోడాపుచ్చుకొని రెండు మిఠాకిళ్ళీలూ, యిన్ని చాకోలేటు బిళ్లలూ- భార్యకోసం, యింటివద్ద మనవలకోసం కూడా - జేబులో వేసుకొని వచ్చేవారు. దీపాలారిపోగానే, ప్రేక్షకులెవరూ చూడకుండా మెల్లగా పార్వతమ్మచేతిని తనచేతిలోకి తీసుకొని రెండుచాకోలేటు బిళ్ళలూ, తాంబూలం అప్యాయంగా అందియ్యడం ఆయనకు తమాషా; అలా చేస్తున్నప్పుడు, పార్వతమ్మ కొంచెం సిగ్గుపడుతూ, సరదాగా ఆయన వేపు చూసీ చూడనట్టు చూడడం, అదంతా ఆయనకు మళ్ళీ చిన్నప్పుడులాగానే, ఏదో రహస్యంగా కొంటెపని చేస్తున్నట్టే అనిపించేది! సినిమా ఏదేనామంచి రసకట్టులో వున్నప్పుడు భార్య చేతిని నొక్కుతూ, చెవిలో, "హాయిగా గాలివచ్చేటట్టు కిటికీలు తీసేసి పడుకునేందుకు వీలుగా డాబామీద మూడోగది కట్టించేద్దామా?" అని అంటూండడం కూడా అలవాటే! ఆవిడ కూడా నవ్వుతూ, మెల్లగా, "ఆఁ; యిప్పుడింక మొదలుపెడదాం, మేడమీద కాపురం" అనేసేది.

సినిమానుండి రిక్షాలో తిరిగి వచ్చేస్తున్నప్పుడు, కాలేజీ మలుపు మర్రిచెట్టుదగ్గర, ఎలెక్ట్రిక్ దీపకాంతి రోడ్డుమీద పడక, సుమారు ఒక ఫర్లాంగు మేర చీకటిగా వుంటుంది. అక్కడకు రాగానే, భార్యకు దగ్గరగా జరిగి ఉత్సాహంగా, మెల్లగా భార్యని చేతితో పొడవడం ఆయనకు ఇంకో అలవాటు. సినిమా ప్రోగ్రాములో ఏమార్పులున్నా, భద్రయ్యగారి పై ప్రోగ్రాములో మటుకూ మార్పెప్పుడూ వుండేది కాదు; మార్పంటే అసలు పార్వతమ్మే తప్పక విస్తుపోయేదేమో కూడాను. తీరా యింటికి వచ్చాక ఎప్పుడూవుండే సమస్యే తటస్థపడేది.

ఓసారి కూతురూ, అల్లుడూవచ్చినప్పుడు, పిల్లలంతా సినిమాకి వెళ్ళడానికి ప్రోగ్రాము వేసుకున్నారు. మర్యాదకోసమైతేనేం, పెద్దవాళ్ళమీద గౌరవంచేతనైతేనేం, భద్రయ్యగారి సోదరీ, రెండవకుమారుడూ "అమ్మా నాన్నా యిద్దర్నీ యింట్లోవుంచి, మనమంతా వెళితే వాళ్ళకేం తోస్తుంది? మేం కూడా యింట్లోనే వుంటాం," అన్నారు. కాని భద్రయ్యగారు, "మాకోసం వుండిపోవడం ఎందుకూ? అమ్మాయీ, అల్లుడూ వచ్చారు; అంతా సరదాగా మీ అత్తయ్యను కూడా తీసుకొని వెళ్లిరండి. కావలిస్తే చిన్నపిల్లను యింట్లోవుంచే వెళ్ళండి; మీ అమ్మ పాలుపట్టి పడుకోపెడుతుంది," అంటూ, అంతమందినీ బలవంతంచేసి ప్రోత్సాహపరిచారు.

రిక్షాలమీద అంతా బయలుదేరగానే, కాస్త విస్మయంతో ఆయన వేపు చూస్తూన్న పార్వతమ్మతో, "వీధి గడియ వేసివస్తున్నా; ఈ కాస్త సేపైనా హాయిగా డాబామీద కూచుందాం, పద, పద," అంటూ భావగర్భితంగా చూచారు; ఇంత ముత్తయిదువా, పార్వతమ్మగారి ముఖం ఎఱ్ఱపడిపోయింది!

చెప్పవచ్చే దేమిటంటే: ఏ ఏడాదికో, ఆర్నెల్లకో లభించే యిటువంటికొద్ది అవకాశాలు తప్పిస్తే, భద్రయ్యగారి సమస్య అలాగే వుండిపోయింది. ★


## ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి

### మచిలీపట్నం

గవర్నమెంటుచే బి. ఇ. డిగ్రీకు సమానముగా రికగ్నయిజు కాబడిన ఎ. ఎం. ఐ. ఇ. స్టూడెంట్ షిప్, సెక్షన్ ఎ. బి. పరీక్షలకు శ్రేష్ఠమైన కోర్సులు పదిహేనుగురు ఆరితేరిన ఇంజనీయర్లు, ప్రొఫెసర్లచే నడపబడుచున్నవి. పి. యు. సి., ఇంటర్ (లేక సమానార్హత) బి. ఎ. లేక. బి. ఎస్. సి. లకు 4, 3, 2 సం॥ లు. 17-6-59 నుండి ప్రారంభము అప్లికేషన్ఫారం ప్రాస్పెక్టసు ఒకరూపాయి.

శ్రీ. బి. సత్యనారాయణ. బి. ఎ., బి. ఇ., సి. ఇ., ఎం. ఐ. ఇ.,
,, కె. ఆచార్యులు సి. ఇ., ఎం. ఐ. ఇ.,
,, టి. ఎస్. వెంకటేశ్వర్లు. బి. ఎ., బి. ఇ., సి. ఇ..
ప్రొ॥ డి. ఆర్. చాబాల్, బి. ఎ. (ఆనర్సు) బి. ఎస్. సి., బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ., ఎం. ఐ. స్టట్. ఇ (లండన్)
,, ఎ. నరసింగరావు. బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ.,
,, వి. పార్థసారథి బి. ఎస్. సి. (ఇంజనీరింగ్)
,, వి. ఎ టి. స్వామి. బి. ఎ., ఎం. ఎస్. సి., ఎ. ఐ. ఎస్. ఇ., డి. టి. పి.
,, కె. రాఘవరావు. బి. ఎస్. సి.
,, టి. ఎస్. కృష్ణమూర్తి, బి. ఎస్. సి., డి. ఎమ్. ఐ. టి.
,, ఎం. సూర్యప్రకాశరావు.
,, ఎం. ఆంజనేయశాస్త్రి బి. ఎస్. సి., ఎం. ఎ.
,, ఎస్. ఆర్. రాజరత్నం. ఎం. ఎ. ఎల్. టి.
,, ఇ. వి. ఎమ్. కృష్ణమాచార్యులు, ఎం. ఎ.
,, టి. రామమోహన్‌రావు, ఎం. ఎ., ఎమ్. ఎస్. సి.,
,, ఎస్. శ్రీనివాసరావు, ఎం. ఎస్. సి.,
,, ఎచ్. కృష్ణస్వామి. బి. ఎ.,

**ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ. ఎ. ఎం.ఐ. ఇ.**
ప్రిన్సిపాల్